# బీడీ పింఛన్ పుట్టించిన కేసీఆర్‌ను కాపాడుకోవాలి

- దళితబంధు, రుణమాఫీపై ఆందోళన వద్దు..
- కరోనాలోనూ పింఛన్లు ఇచ్చిన కరుణామయుడు సీఎం కేసీఆర్
- అబద్ధపు ప్రచారాలు చేస్తున్న కాంగ్రెస్ మట్టికొట్టుకుపోవడం ఖాయం
- బాల్కొండ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి
- బాల్కొండ, వేల్పూర్ మండలాల్లో ఎన్నికల ప్రచారం



జలాల్‌పూర్‌లో వేములకు ఘన స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు



ప్రచారంలో మాట్లాడుతున్న వేముల

బాల్కొండ, నవంబర్ 13: దేశంలో ఎక్కడా లేని విధంగా బీడీ పింఛన్‌ను పుట్టించిన కేసీఆర్‌ను మహిళలు కాపాడుకోవాలని బాల్కొండ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. కరోనా విపత్తు సమయంలో కూడా ఆసరా పింఛన్లు ఆపకుండా పేదలకు ఇచ్చిన కరుణామయుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. దళితబంధు పథకం పవిత్రమైనదని, ఇలాంటి ఆలోచన దేశంలో ఇంతవరకు ఎవరూ చేయలేదని, దశలవారీగా దళిత బంధు లక్ష్యం పూర్తవుతుందని స్పష్టం చేశారు. నాలుగేండ్లలో నియోజకవర్గంలో అందరికీ దళితబంధు అందించి తీరుతామన్నారు. సోమవారం ఆయన బాల్కొండ, వేల్పూర్ మండలాల్లో పర్యటించారు. ఉదయం బాల్కొండ మండలం కిసాన్‌నగర్, ఇత్వార్‌పేట్, జలాల్‌పూర్, సాయంత్రం వేల్పూర్ మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ గ్రామాన వేములకు ప్రజలు బోనాలు, వలగొడుగులతో ఘన స్వాగతం పలికారు. ఇత్వార్‌పేట్‌లో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రచారంలో భాగంగా వేముల మాట్లాడుతూ.. దళిత కుటుంబాలపై కేసీఆర్‌కు ఉన్న ప్రేమకు నిదర్శనం దళితబంధు పథకమని పేర్కొన్నారు. నాలుగు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ , 18 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బీజేపీ దళితబంధు లాంటి పథకాన్ని ఎందుకు తేలేదని ప్రశ్నించారు. రుణమాఫీ సంపూర్ణంగా అమలవుతుందని, ప్రతి ఒక్కరికీ రుణమాఫీ జరిగి తీరుతుందని స్పష్టం చేశారు. దళిత బంధు, రుణమాఫీపై విపక్షాలు చేసే దుష్ప్రచారాన్ని నమ్మవద్దని కోరారు. దుష్ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో మరో సారి మట్టి కొట్టుకుపోవడం ఖాయమన్నారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు కాంగ్రెస్ అధికారంలో ఉన్న కర్ణాటక, బీజేపీ అధికారంలో ఉన్న మహారాష్ట్రలో లేవన్నారు. ఇక్కడి కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు కర్ణాటక, మహారాష్ట్రకు వెళ్లి చూసి వస్తే వాస్తవాలు గ్రహించి కారు గుర్తుకే ఓటు వేస్తారన్నారు. కేసీఆర్‌ది మానవీయ పాలన అన్నారు. కేసీఆర్ అందిస్తున్న మానవీయ పథకాలు 50 ఏండ్లు పాలించిన కాంగ్రెస్, 20 ఏండ్లు పాలించిన టీడీపీ, బీజేపీలు ఎందుకు ఇవ్వలేదో ఆలోచించాలన్నారు. ఆ పార్టీలు ప్రజాపార్టీలు కావని, పైరవీల పార్టీలని విమర్శించారు జలాల్‌పూర్, ఇత్వార్‌పేట్ గ్రామాల్లో తనకన్నా ముందు ఎమ్మెల్యేగా చేసిన వారు ఇప్పుడు మీ కళ్ల ముందున్న అభివృద్ధిని అందించలేదన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ కష్టాలు మళ్లీ వస్తాయన్నారు. తోటకాడ కాలువలో కాళ్లు పెట్టి పడుకున్న రోజులు, మందు సంచుల కోసం చెప్పులు లైన్‌లో పెట్టి పడ్డ కష్టాలు మరిచిపోగలమా అన్నారు. కడుపు కాళ్లు కట్టుకుని తొమ్మిదిన్నరేండ్లుగా ప్రజల కోసం పని చేస్తున్నామన్నారు.

**కేసీఆర్‌తో మంచి జరిగింది: వేముల**

వేల్పూర్, నవంబర్ 13 : కేసీఆర్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్నో రకాల సంక్షేమ పథకాలతో పేదప్రజలకు మంచి జరిగిందని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. వేల్పూర్ మండలం పోచంపల్లి, పడిగెల్, అంక్సాపూర్ గ్రామాల్లో సోమవారం రాత్రి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పడిగెల్ గ్రామంలో మహిళలు మంత్రికి ఘన స్వాగతం పలికారు. భారీ గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వేముల మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సహకారంతో నియోజకవర్గంలో తన వల్ల ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. ఇవన్నీ మీ అనుభవంలో, మీ కళ్ల ముందే ఉన్నాయన్నారు. వాటిని గుర్తించి కారు గుర్తుకు ఓటు వేసి కేసీఆర్‌ను, తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



ఇత్వార్‌పేట్‌లో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి

**నేడు మెండోరా, కమ్మర్‌పల్లి మండలాల్లో ప్రచారం**

మెండోరా, కమ్మర్‌పల్లి మండలాల్లో మంగళవారం వేముల ప్రశాంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటలకు మెండోరా మండలం ఎల్కటూర్, 10.30 గంటలకు సావెల్, 11.30 గంటలకు చాకిర్యాల్, సాయంత్రం 4.30 గంటలకు కమ్మర్‌పల్లి మండలం నాగపూర్, 6 గంటలకు ఉప్లూర్, 7.30 గంటలకు కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో ప్రచారం నిర్వహిస్తారు. కమ్మర్‌పల్లి మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారానికి ఎమ్మెల్సీ కవిత హాజరవుతారని, నాయకులు, కార్యకర్తలు, గ్రామప్రజలు తరలిరావాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు.



పడగల్‌లో వేములకు బోనాలతో స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు



**మంత్రి ప్రశాంత్‌రెడ్డికే మా ఓటు**

ఇంత మంచి అభివృద్ధి ఎన్నడూ సుడలే. గతంలో మా జలాల్‌పూర్ గ్రామంలో కట్టమీదికి పోవాలంటే సైకిల్ తోవ కూడా సరిగ్గా లేకుండే. అలాంటిది మన మంత్రి ప్రశాంత్‌రెడ్డి వచ్చాక రెండు ట్రాక్టర్లు పోయేంత రోడ్డు వేశారు. మా గ్రామంలో రోడ్లన్నీ గుంతలు గుంతలు ఉండే. ఇప్పుడు రోడ్లు మంచిగా అద్దంలా మారిపోయాయి. మీరే మళ్లీ గెలువాలి. మీకే మా ఓటు.

–సిద్ధపురం ఎర్రం గంగారాం, జలాల్‌పూర్ గ్రామం, బాల్కొండ మండలం

## వేములను భారీ మెజార్టీతో గెలిపించాలి



దళిత సంఘ నేతలతో సమావేశమైన బీఆర్ఎస్ నాయకులు

బాల్కొండ, నవంబర్ 13 : బాల్కొండ నియోజకవర్గ అభ్యర్థి వేముల ప్రశాంత్‌రెడ్డిని గెలిపించాలని స్థానిక బీఆర్ఎస్ నాయకులు కోరారు. సోమవారం వారు మండలంలోని పలు గ్రామాల్లో దళిత సంఘాల నాయకులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రెండు దఫాలుగా మండలంలోని దళిత సంఘాలకు వేముల ప్రశాంత్‌రెడి మంజూరు చేసిన నిధులను వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో ప్రపంచ మేధావి అయిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్, మంత్రి ప్రశాంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ నెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో వేముల ప్రశాంత్‌రెడ్డికి మద్దతు తెలుపాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ మోర్తాడ్ మండల అధ్యక్షుడు కల్లెడ ఏలియా, బాల్కొండ మండల ప్రధాన కార్యదర్శి పుప్పాల విద్యాసాగర్, ఎస్సీ విభాగం మండల అధ్యక్షుడు ద్యావతి మురళి(రాజు), దొన్కల్ ఎంపీటీసీ సభ్యులు ద్యావతి అశోక్, శెట్‌పల్లి సొసైటీ వైస్‌చైర్మన్ సుదర్శన్, పొడిగే శంకర్, గడాల ప్రసాద్, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## గడప గడపకూ బీఆర్ఎస్

**వేములకు మద్దతుగా పార్టీ శ్రేణుల ప్రచారం**



ఏర్గట్లలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఏర్గట్ల, నవంబర్ 13: బాల్కొండ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డికి మద్దతుగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇంటింటికీ తిరిగి నియోజకవర్గంలో అభివృద్ధి పనులను వివరిస్తున్నారు. ఏర్గట్ల మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు సోమవారం గడప గడపకూ ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేసి వేముల ప్రశాంత్‌రెడ్డిని మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిని చేసుకొని మరింత అభివృద్ధిని సాధించాలన్నారు. ప్రచారంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ గ్రామ శాఖల అధ్యక్షులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట

మెండోరా, నవంబర్ 13 : కేసీఆర్ ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తున్నదని జిల్లా కో–ఆప్షన్ మెంబర్ మొయిజ్ అన్నారు. సోమవారం మండలంలో గడప గడపకూ ప్రచారం చేశారు. ప్రచారంలో కమ్మర్‌పల్లి మైనార్టీ విభాగం ప్రెసిడెంట్ అహ్మద్, పోచంపాడ్ సర్పంచ్ మిస్బా, కో–ఆప్షన్ మెంబర్ అరుణ్ రషీద్, మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ అక్తర్, బీఆర్ఎస్ నాయకులు హమీద్, మజీద్, సలీం, ఇర్ఫాన్ పాల్గొన్నారు.



ఎల్కటూర్‌లో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మైనార్టీ నాయకులు